జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 24 | మే | 2026 ◆ పేజీలు : 5

# చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం



- అక్రమ రవాణా జరగకుండా పూర్తి స్థాయిలో కట్టడి
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి అక్రమ రవాణా జరగకుండా పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం చేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు.శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కల్లూరు డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సరిహద్దు నుండి ఇసుక అక్రమంగా రవాణా చేసే వాహనాలపై (ట్రాక్టర్లు, టిప్పర్లు) చట్టపరమైన కేసులు నమోదు చేసి సీజ్ చేయాలన్నారు.గంజాయి రవాణాను అడ్డుకోవడానికి స్థానిక పోలీసులతో పాటు టాస్క్‌ఫోర్స్

మిగతా 2 లో...




# ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరం

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

- యువత ప్రతిభకు అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం
- జాబ్ మేళాలో ఎంపికైన 618 మంది అభ్యర్థులకు ప్రొవిజనల్ ఆఫర్ లెటర్లు అందజేత
- కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వస్తేనే విజయాలు సాధిస్తాం
- 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన యువజన, క్రీడల అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో యువజన, క్రీడల అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా "ఉద్యోగ సాధన – కనెక్టింగ్ టాలెంట్ విత్ ఆపర్చునిటీస్" కార్యక్రమం జాబ్ మేళా క్రింద ఎంపికైన 618 మంది అభ్యర్థులకు జాబ్‌మేళా ప్రొవిజనల్ ఆఫర్ లెటర్లు అందజేశారు. అలాగే సీఎం కప్– 2026 రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించిన 72 మంది యువ క్రీడాకారులను సన్మానించారు. మొత్తం 433 మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో

మిగతా 2 లో...

# పాలీసెట్ ఎంట్రన్స్ లో అర్ఫాజ్ అలీ స్టేట్ ఫస్ట్ ర్యాంక్



- 120/120 మార్కులతో రాష్ట్రంలో మహబూబ్ అర్ఫాజ్ అలీ కి ప్రథమ స్థానం
- సత్తుపల్లి చరిత్రలో ఇదే మొదటిసారి

సత్తుపల్లి మే23(ప్రజా జ్యోతి )తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి ఈనెల 13వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన పాలీసెట్ ఎంట్రెన్స్ ఫలితాలు శనివారం వెలువడినాయి. పట్టణంలోని విశ్వశాంతి విద్యాలయం విద్యార్థి ఎండి. మహబూబ్ అర్ఫాజ్ అలీ 120/120 మార్కులతో రాష్ట్ర స్థాయిలోప్రథమ స్థానం సాధించాడు.పాలీసెట్ ఎంట్రన్స్ లో సత్తుపల్లి కి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ లభించడం ఇదే మొదటిసారి.ఈ విద్యార్థి ఎంపీసీలో 30/30, ఫిజిక్స్‌లో 30/30, గణితంలో 30/30, కెమిస్ట్రీలో 30/30 మార్కులు ( మొత్తం 120/120) సాధించాడు. ఈ సందర్భంగా మహబూబ్ అర్ఫాజ్ అలీ ని సత్తుపల్లి ఎంఈవో యన్. రాజేశ్వరరావు అభినదించారు. ఈ సందర్భంగా అర్ఫాజ్ అలీ మాట్లాడుతూ

మిగతా 2 లో...

# నిరుపేదలకు అండగా సీ.ఎం.ఆర్.ఎఫ్

### ఎమ్మెల్యే రాగమయి



2 లో...

# రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- అధికారిక డీలర్ల వద్ద నుంచే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలి
- బిల్లు తప్పనిసరిగా తీసుకొని భద్రపరచుకోవాలి
- ఎరువులు, విత్తనాల కొనుగోలుపై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి రాబోయే సాగు సీజన్‌లను దృష్టిలో ఉంచుకుని రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తక్కువ ధరలకు విత్తనాలు అందిస్తామని, అధిక దిగుబడి వస్తుందని ప్రచారం చేస్తూ రైతులను మోసం చేసే ప్రయత్నాలు చేసే అవకాశం ఉందని, రైతులు అలాంటి మోసపూరిత ప్రచారాలను నమ్మకుండా అధికారిక లైసెన్స్ కలిగిన డీలర్ల వద్ద నుంచే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు.అనధికారిక వ్యక్తులు లేదా గుర్తింపు లేని వ్యాపారుల వద్ద నుండి ఎట్టి పరిస్థితుల్లోనూ విత్తనాలు కొనుగోలు చేయవద్దని కలెక్టర్ సూచించారు.ప్రతి కొనుగోలుకు తప్పనిసరిగా బిల్లు తీసుకొని భద్రపరచు కోవాలని, వ్యవసాయ శాఖ సూచించిన ధృవీకరించిన

మిగతా 2 లో...

## రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు విషయంలో అత్యంత అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి...)

రకాల విత్తనాలనే వినియోగించాలని, తెలియని కొత్త రకాల విత్తనాలు కొనుగోలు చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.విత్తనాలను కొనుగోలు చేసే ముందు సంబంధిత వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని సూచించారు.నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులపై సమాచారం తెలిసినా లేదా ఎవరైనా అనుమానాస్పదంగా విక్రయించే ప్రయ త్నం చేసినా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1077 కు సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లా కంట్రోల్ రూమ్ తక్షణమే స్పందించి అవసరమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.జిల్లాలో నకిలీ విత్తనాల,ఎరువుల విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు అప్రమత్తంగా వ్యవహరించి నాణ్యమైన విత్తనాలను మాత్రమే వినియోగించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## చెక్ పోస్టుల వద్ద నిఘా కట్టుదిట్టం

(మొదటి పేజీ తరువాయి...)

బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయని తెలిపారు.అదేవిదంగా రేషన్ బియ్యం అక్రమంగా ఇతర రాష్ట్రాలకు లేదా మిల్లులకు తరలకుండా గోదాములు, వాహనాలపై నిఘా పెంచి, కఠినమైన కేసులు నమోదు చేయాలన్నారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై నాన్–బైలబుల్ కేసులు పీడీ యాక్ట్ అమలు చేయాలన్నారు. పండుగల సమయంలో చట్టవిరుద్ధంగా పశువుల రవాణా, వధింపులు జరగకుండా జిల్లా సరిహద్దుల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద వాహనాల విస్తృత తనిఖీలు చేయన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించడం,సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచడం చాల కీలకమన్నారు.సమావేశంలో ఏసీపీ వసుంధర యాదవ్,ఏసీపీ సాంబరాజు ఇన్స్పెక్టర్శ్రీహరి,ముత్తులింగం,సర్వయ్య, ఎస్సైలు పాల్గొన్నారు.

## పాలీసెట్ ఎంట్రన్స్ లో అర్ఫాజ్ అలీ స్టేట్ ఫస్ట్ ర్యాంక్

(మొదటి పేజీ తరువాయి...)

సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ, తల్లిదండ్రులను గౌరవిస్తూ చదువుకోవడం వలన తనకు ఈ విజయం సాధ్యపడిందని ఈ సందర్భంగా అర్ఫజ్ అలీ అన్నారు. అర్ఫాజ్ అలీ తండ్రి అఫ్జల్ జర్నలిస్ట్. పోటి పరీక్షలకు ప్రోత్సహించడం విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ మార్కులు, ర్యాంకులు మాత్రమే ధ్యేయంగా కాకుండా తమ విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించేందుకు ప్రోత్సహించడం,విషయం పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వారు చదువులో రాణించేందుకు ప్రణాళికా బద్దంగా విద్యాబోధన చేయడంతో పాటు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కడ పోటీ పరీక్ష నిర్వహించినా తమ విద్యార్థులు పాల్గొనేటట్లుచేయడం జరుగుతుందని అన్నారు. ఫలితంగా పాల్గొన్న ప్రతి పరీక్షలో ఆశించిన ఫలితాలు లభిస్తున్నాయని అన్నారు. విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేస్తున్నారు. పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ విద్యార్థిని అభినందించారు.

# ఆరోగ్యకరమైన జీవితానికి క్రీడలు ఎంతో అవసరం

(మొదటి పేజీ తరువాయి...)



పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గతంలో సాధారణంగా కుటుంబాల్లో క్రీడలకు అంతగా ప్రోత్సాహం ఉండేది కాదని,ప్రస్తుతం సానియా మీర్జా, తిలక్ వర్మ వంటి యువత క్రీడల్లో రాణిస్తూ ఎంతోమందికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని అన్నారు. ప్రస్తుతం క్రికెట్ మాత్రమే కాకుండా అనేక క్రీడల్లో యువత ప్రతిభ కనబరుస్తోందని, ఇటీవల ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు అథ్లెటిక్స్ విభాగంలో కూడా పతకాలు సాధించడం గర్వకారణమని తెలిపారు.ప్రస్తుతం ప్రపంచం వేగంగా మారుతోందని, ప్రముఖ ఇన్వెస్టర్ రాకేష్ఝున్ఝున్వాలా సుమారు 50 వేల కోట్ల సంపద సంపాదించినప్పటికీ ఆరోగ్య సమస్యలతో చిన్న వయసులోనే మరణించారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. తాను అన్ని చోట్ల పెట్టుబడులు పెట్టానని, కానీ ఆరోగ్యంపై పెట్టుబడి పెట్టలేదని ఆయన చెప్పిన మాటలను గుర్తు చేశారు. సంపద కంటే ఆరోగ్యం ముఖ్యమని, ఆరోగ్యాన్నికాపాడుకోవడానికి క్రీడలు ఎంతో అవసరమని కలెక్టర్ తెలిపారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కూడా క్రీడలు అందిస్తాయని అన్నారు.ఖమ్మం జిల్లా క్రీడల్లో ఎప్పుడూ ముందంజ లో ఉంటుందని, ఇక్కడ మంచి మౌళిక వసతులు ఉన్నాయని, కోచ్‌లు అందుబాటులో ఉన్నారని తెలిపారు. క్రీడల్లో విజయాలు సాధించాలంటే శరీరాన్ని దేవాలయంలా భావించి సరైన పోషకాహారం తీసుకోవాలని గాయాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టితే దీర్ఘకాలం క్రీడల్లో కొనసాగవచ్చని సూచించారు.ప్రతి ఒక్కరిలోనూ ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, కొందరికి మేధస్సు,కొందరికి స ంగీత ం, న ృత్యం, మ రికొంద రికి క్రీడల్లో ప్రతిభ ఉంటుందని, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని యువతకు సూచించారు.ఉద్యోగాలు సాధించిన యువతకు ఇది మొదటి అడుగు మాత్రమేనని, కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి కష్టపడి పనిచేస్తే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. చిన్న స్థాయి ఉద్యోగంతో ప్రారంభించి ప్రస్తుతం మంచి స్థాయికి ఎదిగిన యువత ఉదాహరణలు తమకు తెలిసి ఉన్నాయని, కృషి, పట్టుదలతో మంచి భవిష్యత్తు సాధించవచ్చని యువతకు ప్రోత్సాహం ఇచ్చారు.అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ జాబ్‌మేళాలో ఎంపికైన యువతకు అభినందనలు తెలిపారు.జాబ్‌మేళాలో 618 మంది ఎంపిక కావడం అభినందనీయమని అన్నారు. సీఎం కప్ రాష్ట్ర స్థాయి పతక విజేతలకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ప్రతి విజయం జీవితంలో ఒక మైలురాయిగా నిలవాలని, అది భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు. యువత అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ సునీల్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి, కోచ్‌లు, క్రీడాకారులు, విద్యార్థినీ, విద్యార్థులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా సీ.ఎం.ఆర్.ఎఫ్ : ఎమ్మెల్యే రాగమయి





**సత్తుపల్లి మే23(ప్రజా జ్యోతి)** నిరుపేదలకు అండగా సీ.ఎం.ఆర్.ఎఫ్ ఉందని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక క్యాంప్ కార్యాలయంలో ఇటీవల అనారోగ్యానికి గురై, కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించుకుని 12 మందికి రూ..4,74,500 రూపాయల చెక్కులను ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు వాళ్లకి ఎంతగానో ఉపయోగపడతాయని తెలియజేశారు. సంక్షేమము, అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు నడుస్తుందని,ప్రతి ఒక్కరి అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు, మహిళా యూత్,కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు, మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే







**కారేపల్లి, మే 23, ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని గే టుకారేపల్లి గ్రామంలో క్రికెట్ పోటీల విజేతలకు, మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గేటు కారేపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు గురుపూడి నరసయ్య మాతృమూర్తి క్రీస్తు శేషులు గుడిపూడి వెంకట రామమ్మ జ్ఞాపకార్థం ఆమె మనవడు (ఎన్నారై) గుడుపూడి తిరుమలరావు ఆధ్వర్యంలో గేటు కారేపల్లి గ్రామంలో సింగరేణి, కామేపల్లి రెండు మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ఇదే కార్యక్రమంలో తిరుమలరావు నానమ్మ జ్ఞాపకార్థంగా మహిళలకు చీరల పంపిణీ వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక చేతుల మీదుగా శనివారం నిర్వహించారు. ముందుగా మహిళలు, యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని గ్రామములోకి ఎమ్మెల్యేకి పూలతో, నృత్యాలతో ఘన స్వాగతం పలికారు.ఈ బహుమతుల కార్యక్రమములో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటలతో ఆరోగ్యమే కాకుండా సమానత్వం, మంచి స్నేహభావానికి మార్గదర్శకాలని యువకులతో పాటు యువత కూడా క్రికెట్లో రాణించాలని ఆయన కొని ఆడారు. తిరుమలరావు వారి నానమ్మ జ్ఞాపకార్థం ఆటలు నిర్వహించటం, మహిళలకు చీరలు పంపిణీ చేయించడం గొప్ప దాతృతం కలిగిన వ్యక్తి అని, ఇలాంటివారు తన గ్రామానికే కాకుండా మండలంలో కూడా సహాయ సహకారాలు అందించి అందరి మన్ననలు పొందాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమ దాతలు గుడిపూడి నరసయ్య, గుడిపూడి తిరుమలరావు, సర్పంచ్ పూసం ఎల్లయ్య, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, గేటు కారేపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సాయి ని తిరుపతయ్య, కార్యదర్శి జక్కుల కుమార్, సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ కుమార్, సింగరేణి సర్పంచ్ మేదర వీర ప్రతాప్ టోనీ,రేగులగూడెం సర్పంచ్ మోతి వీరస్వామి, సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల, ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ పెద్దబోయిన ఉమాశంకర్, సీఐ ఎన్.సాగర్, ఎస్సై బి. గోపి, గ్రామ యువత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, మహిళలు, పాల్గొన్నారు.

# పర్యాటక రంగ అభివృద్ధికి యువత భాగస్వామ్యం కీలకం

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యం
- పర్యాటక వారోత్సవాల్లో భాగంగా టూరిజం కిట్ ప్రారంభం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పర్యాటక రంగ అభివృద్ధికి యువత భాగస్వామ్యం ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాల సందర్భంగా శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టూరిజం కిట్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్ని టూరిజం కిట్‌ను విడుదల చేసి అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో సహజసిద్ధమైన పర్యాటక ప్రాంతాలను ప్రజలకు మరింత చేరువ చేయడానికి పర్యాటక వారోత్సవాలు దోహద పడతాయని అన్నారు. యువతలో పర్యాటక రంగంపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని, పర్యాటక రంగం ద్వారా ఉపాధి అవకాశాలు కూడా విస్తరిస్తాయని పేర్కొన్నారు.జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు పర్యాటక రంగ అభివృద్దే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు. జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డీవైఎస్ఓ టి. సునీల్ రెడ్డి, తెలంగాణ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏఈ నరేష్‌నాయక్, ఖమ్మం టూరిజం సిబ్బంది జె. చంద్రశేఖర్ ఆజాద్,యువత, తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఎండదెబ్బ తగలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ఎండలో బయట తిరగవద్దని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని,చిన్నారులు, వయోవృద్దులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ త్రాగునీరు తీసుకోవాలని, వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, టోపిని, సన్నని లేత రంగు కాటన్ వస్త్రాలను దరించాలని, ద్విచక్ర వాహానాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అలాగే ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓ.ఆర్.ఎస్. ద్రావణాన్ని తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చన్నారు.అధిక మాంసకృత్తులు కలిగిన ఆహారాన్ని , నిల్వ ఆహారాన్ని తినవద్దని, నిలిపి ఉంచిన వాహనంలో పిల్లలను లేదా పెంపుడు జంతువులను వదిలివేయవద్దని, వాహనం లోపల ఉష్ణోగ్రత పెరిగి ప్రమాదకరంగా మారవచ్చని అన్నారు.అధిక చమట,దాహం,బలహీనత, తల తిప్పడం, కండరాలు పట్టేయడం వంటి లక్షణాలు వున్నచో వడదెబ్బగా భావించి సమీప ఆరోగ్య కేంద్రం తీసుకెళ్లాలని, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మైనారిటీ జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియ ప్రారంభం

- జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపు
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా అబ్జర్వర్ సయ్యద్ హజ్మతుల్లా ఖాద్రి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంబంధించిన మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ కమిటీలను రద్దు చేసి కొత్త కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అబ్జర్వర్ గా సయ్యద్ హజ్మతుల్లా ఖాద్రిని నియమించిన రాష్ట్ర మైనారిటీ సెల్ చైర్మన్ మహ్మద్ ఇర్ఫాన్ అలీ ఆదేశాల మేరకు జిల్లా మైనారిటీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ కొరకు ముస్లిం మైనారిటీ నాయకులు 25-5-2026 సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షులు, అబ్జర్వర్ సయ్యద్ హజ్మతుల్లా ఖాద్రి సమక్షంలో దరఖాస్తులు స్వీకరించబడును ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని, నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు.జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియ ప్రారంభం జిల్లా ముస్లిం మైనారిటీ నాయకులు దరఖాస్తు చేసుకోవాలని పిలుపు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఖమ్మం జిల్లా అబ్జర్వర్ సయ్యద్ హజ్మతుల్లా ఖాద్రి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సంబంధించిన మైనారిటీ సెల్ జిల్లా చైర్మన్ కమిటీలను రద్దు చేసి కొత్త కమిటీల నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అబ్జర్వర్ గా సయ్యద్ హజ్మతుల్లా ఖాద్రిని నియమించిన రాష్ట్ర మైనారిటీ సెల్ చైర్మన్ మహ్మద్ ఇర్ఫాన్ అలీ ఆదేశాల మేరకు జిల్లా మైనారిటీ అధ్యక్షుల ఎంపిక ప్రక్రియ.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ కొరకు ముస్లిం మైనారిటీ నాయకులు 25-5-2026 సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షులు , అబ్జర్వర్ సయ్యద్ హజ్మతుల్లా ఖాద్రి సమక్షంలో దరఖాస్తులు స్వీకరించబడును ఖమ్మం జిల్లా నలుమూలల నుంచి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని,నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

# విఓఏ ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- విఓఏ జేఏసీ డిమాండ్.



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండలంలో ఐకెపి (సెర్ప్) పరిధిలో పనిచేస్తున్న విఓఏలు తమ పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ శనివారం విఓఏ జాక్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో పాల్గొని ఎర్రుపాలెం ఐకేపీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 363/2025 మరియు జీఓ 302/2022 ప్రకారం అమలు చేయాల్సిన పలు అంశాలు ఇంకా అమలులోకి రాలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వం ముఖ్యంగా విఓఏ లకు తగిన వేతనాలు, పదోన్నతులు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. తమ ప్రధాన డిమాండ్లు అయిన నెలకు ఇరవై వేల రూపాయల వేతనం అమలు చేయాలని.తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి హెచ్ ఆర్ పాలసీ అమలు చేసి, అర్హులైన విఓఏ లను సీసీ లుగా ప్రమోట్ చేయాలని, ఇరవై లక్షల భీమా సౌకర్యం కల్పించాలని, విఓఏ లకు ట్యాబు సౌకర్యం కల్పించాలని, జీఓ 58 ను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించి తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు, ధర్నాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.నిరవధిక సమ్మె చేస్తున్న విఓఏ లకు ఏపిఓ నాగరాజు, ఈజిఎస్ సిబ్బంది, మండల జిపిఓ లు తమ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో విఓఏ ల మండల అధ్యక్షురాలు పడగల కనకదుర్గ, విఓఏలు శీలం కనకదుర్గ, కొత్తపల్లి రాణి, కోటా హేమలత, కోలా ఏడుకొండలు, . జంగా నాగమణి,వేమిరెడ్డి సుజాత. రజిత. జరీనా. ప్రశాంతి వరలక్ష్మి లావణ్య కమల. వెంకటేశ్వరమ్మ స్వర్ణ లత కనక దుర్గా సరోజిని దుర్గా పద్మ వజ్ర కుమారి వినయ కుమారి పద్మజ మహా లక్ష్మీ త్రివేణి కృష్ణవేణి రమణ జ్యోతి స్వాతి పాల్గొన్నారు.

# వడదెబ్బతో ఒకరు మృతి

- నివాళులు అర్పించిన కూరాకుల నాగభూషణం యాదవ్

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** ఏదులాపురం మున్సిపాలిటీ 12వ డివిజన్ పెద్ద వెంకటగిరిలో వడ దెబ్బతో మృతి చెందిన బట్టు వెంకటేశ్వర్లు పార్థివ దేహానికి కూరాకుల నాగభూషణం యాదవ్, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వెంకటేశ్వర్లు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యంని కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పొంచి ఉన్న ప్రమాదం...

- సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవాలి..



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ 13వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ టూ లో అతి ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్ ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నడి రోడ్డు మీద ఉందని, విద్యుత్ శాఖ వారికి ఎన్ని సార్లు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని, ఈ సందర్భంగా స్థానికులు ఆరోపిస్తున్నారు. నిమ్మకు నీరెత్తినట్లు చోద్యం చూస్తున్నారు తప్ప సమస్యకు పరిష్కారం చూపడం లేదన్నారు. ప్రమాదం చోటు చేసుకోక ముందే అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

- ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ
- మద్యం సేవించి వాహనం నడపుతూ పట్టుబడిన వాహనదారులకు శిక్ష,జరిమానా విధించిన న్యాయస్థానం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** మద్యం మత్తులో వాహనం నడుపుతున్న వారిలో ఒకరికి ఏడు రోజుల శిక్ష, 11 మందికి 10,100,మరొకరికి 20,100 రూపాయలు జరిమానా విధిస్తూ..నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.నాగలక్ష్మి తీర్పు చెప్పారు. జైలు శిక్ష పడిన వ్యక్తిని ఖమ్మం జైలు కి తరలించడం జరిగిందని ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు. ట్రాఫిక్ కోర్ట్ కానిస్టేబుల్ సతీష్‌ను ఇన్స్పెక్టర్ అభినందించారు.మద్యం మత్తులో వాహనాలు నడిపితే తమతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడుతుందన్నారు.భవిష్యత్తులో కూడా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఖమ్మం ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి రహదారి భద్రతకు సహకరించాలని పోలీసులు కోరారు.

# రామిశెట్టి శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ నేతలు



**వైరా మే 23 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదవ వార్డుకు చెందిన రామిశెట్టి శ్రీనివాసరావు నాయుడు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆయన కుటుంబాన్ని శనివారం తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇన్చార్జి గౌరవరపు జగదీష్, పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. శ్రీనివాసరావు కొడుకు ఉపేందర్ నాయుడుని దగ్గరకు తీసుకొని ఓదార్చారు. కుటుంబానికి పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని చెప్పారు. శ్రీనివాసరావు భవన కార్మికుడు కావడంతో ప్రభుత్వం నుంచి రావలసిన భీమ రాయితీలను త్వరగా అందించడంలో టిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందని కుటుంబానికి తెలిపారు. ఉపేందర్ పార్టీ యువ కార్యకర్త కావడంతో పార్టీ అన్ని దగ్గరుండి చూసుకుంటుందని చెప్పారు. పరామర్శించిన వారిలో టిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గ విద్యార్థి విభాగం అధ్యక్షులు ఎస్.కె యూసఫ్ ఖాన్, పార్టీ వైరా అధ్యక్షులు గున్నాల సురేష్ గౌడ్ ఉన్నారు.

# 100 శాతం లైవ్ ఆథెంటికేషన్ కు సహకరించండి

- నాగులవంచ గ్రామ పెన్షన్ లబ్ధిదారులకు సర్పంచ్ నారగాని రాంబాయి విజ్ఞప్తి



**చింతకాని మే23 ప్రజాజ్యోతి ప్రతినిధి :** నాగులవంచ గ్రామపంచాయతీ పరిధిలో 728 మంది వివిధ రకాల పెన్షన్స్ పొందుతున్నారని వారందరూ విధిగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన లైవ్ పెన్షన్ ఆథెంటికేషన్ లో స్వచ్ఛందంగా,తమ వంతు బాధ్యతగా పాల్గొని,తమ యొక్క పెన్షన్ వివరాలను నమోదు చేయించుకోవాలని,తద్వారా నాగులవంచ గ్రామ పంచాయతిని మండల స్థాయిలో ప్రథమ స్థానంలో ఉంచేలా సహకరించాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా పాలక వర్గ సభ్యులు తమ యొక్క పరిధిలో వున్న పింఛనుదారులు ఈ యొక్క లైవ్ ఆథెంటికేషన్ ప్రోగ్రామ్ లో పాల్గొనేలా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్, ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు,గ్రామ పెద్దలు కంభం వీరభద్రం,ముత్తినేని వెంకటేశ్వర్లు,వెచ్చా మంగపతి రావు,గంధం కృష్ణ,వార్డు సభ్యులు గువ్వల వీరదాసు,అన్నేపోగు. రవి, కంభం సునీత,అనగాని రామారావు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు ఎస్టీ వాసులు భట్టి విక్రమార్క ఫొటోకు పాలాభిషేకం



**చింతకాని మే23 ప్రజాజ్యోతి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలోని వెనకబడిన ఎస్టి కాలనీలో ఉన్న ప్రజల సంక్షేమం శ్రేయస్సుకు శ్రీకారం చుడుతూ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రొద్దుటూరు గ్రామంలోని ఎస్టీ కాలనీ అభివృద్ధి సంక్షేమం కోసం 35 లక్షల రూపాయలను మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ మొగిలి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఈరోజు ప్రొద్దుటూరు గ్రామంలోని ఎస్టి కాలనీవాసులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఫోటోకు పాలాభిషేకం ఘనం గా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎస్టి కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# లోపభూయిష్టంగా తల్లం పాడు టు ముదిగొండ బిటి రోడ్డు నిర్మాణ పనులు

- సౌడు నేల ( లూజు ) మట్టితో ఇరువైపులా పరచిన సదరు కాంట్రాక్టర్
- అమాత్యులవారు శంకుస్థాపనకు ముందే ఆదిలోనే హంసపాదు
- బిఆర్ఎస్ ముదిగొండ మండల నాయకత్వం రోడ్డు పనుల పరిశీలన



**ముదిగొండ మే 23(ప్రజా జ్యోతి )** రూ 36 కోట్ల తో మంజూరైన తల్లం పాడు టు ముదిగొండ బీటీ డబుల్ రోడ్డు పనులు ఉపముఖ్యమంత్రి శంకుస్థాపనకు ముందే ప్రారంభమయ్యాయి. ఈ రోడ్డు పనులలో సదరు కాంట్రాక్టర్ లోపభూయిష్ట పనుల వల్ల ఆదిలోనే హంసపాదు ఎదురైంది రోడ్డుకు ఇరువైపులా కనీసం ఒక అడుగు మందమైనా మట్టి తీయకుండా రోలర్ ను తిప్పకుండా బలమైన గ్రావెల్ తో నింపవలసిన రోడ్డు ఎడవల్లి లక్ష్మీపురం సవుడు భూముల నేల మట్టితో ఇరుపక్కల అలానే నింపడం వలన అది ఎంత రోలర్ తొక్కిన పగుళ్లు లూజు మట్టి దర్శనమిస్తుంది పది కాలాలపాటు ఉండవలసిన రోడ్డు పది నెలలు కూడా ఉండకుండా పట్టుమని పగిలిపోతుందని ఎడవల్లి, ఎడవల్లి లక్ష్మీపురం ముదిగొండ గ్రామ ప్రజలు తమ పార్టీ దృష్టికి తీసుకొని రాగా శనివారం ఉదయం బిఆర్ఎస్ ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి జిల్లా నాయకులు బంకా మల్లయ్య మండల కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్ గ్రామ సర్పంచి మరియు ఉపసర్పంచ్ మల్లెపల్లి శంకర్ మరో 20 మంది పార్టీ కార్యకర్తలు రోడ్డు వెంట పరిశీలన చేశారు గతంలో ముదిగొండ నుండి 2.5 కిలోమీటర్ల దూరంన ఒక కాంట్రాక్టర్ బీటీ రోడ్డు వేయగా అట్టి దానిని తొలగించకుండా ఇరువైపుల పరిచే రోడ్డు దానిని కలుపుకొని మరియు రోడ్డుకు ఇరువైపులా కొత్తగా వేసేదాన్ని కలుపుకొని ఎస్టిమేషన్లు పెంచి ఈ చర్యలకు పాల్పడుతున్నారు ఎడవల్లి లక్ష్మి పురం గ్రామంలో సుమారు అర కిలోమీటర్ల దూరంలో సిసి రోడ్డు ఉంటే దానిని కూడా కొత్త రోడ్డు వేయాల్సి ఉంది ఇవన్నీ ఎస్టిమేషన్లో కలుపుకొని రోడ్డును ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇట్టి రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన సదర కాంట్రాక్టర్ను బ్లాక్లిస్టులో పెట్టాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది అక్కడే జరిగిన విలేకరుల సమావేశంలో అట్టి రోడ్డు పరిశీలన మరియు సాయిల్ ని విలేకరుల దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే అట్టి సౌడు నేల మట్టిని తొలగించి గట్టి గ్రావెల్ను దాని స్థానంలో తిరిగిపోయాలని డిమాండ్ చేశారు. ఈ పనులు ఇలానే నాణ్యత ప్రమాణాలు పాటించకుండా జరిగితే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లనట్లు వారు చెప్పారు రేపు ప్రారంభోత్సవానికి హాజరు కానున్న ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఒక సారి రోడ్డును పరిశీలన చేయాలని వారు కోరారు. మండలంలో రూ వందల కోట్లతో రోడ్డు పనులు జరుగుతుంటే కొన్ని రోడ్లు అప్పుడే నెర్రెభారీ నోళ్లు తెరిచాయని వారు ఆరోపించారు సంబంధిత ఆర్ అండ్ బి ఎస్ సి మరియు డి ఈ ఏఈక్వాలిటీ కంట్రోల్ వారి నిఘా ఉంచి సరైన నాణ్యత ప్రమాణాలతో ఈ రోడ్డుని తక్షణమే పూర్తి చేయాలని వారు డిమాండ్ చేశారు.లేకుంటే ఎంత ఆందోళనకైనా సిద్ధమని వారు హెచ్చరించారు.

> ››› ఎడవల్లి పోలినేని చెరువు మట్టి నిబంధనలకు విరుద్ధంగా తోలుతున్న కాంట్రాక్టర్...

నామవరం టు చిరుమర్రి వెంకటాపురం వరకు వేస్తున్న బీటీ రోడ్డు నిర్మాణానికి ఎడవల్లి పోలినేని చెరువుమట్టిని ఎస్టిమేట్ లో రాయల్టీకి చెల్లించిన దాని కంటే సదరు సంస్థ కాంట్రాక్టర్ ఎక్కువ లోతులో మట్టిని తీసి వందల క్యూబిక్మీటర్లు కొరకు జెసిపిలతో అట్టి మట్టిని రోడ్డు నిర్మాణానికి ఉపయోగించడం వలన చెరువులో భూగర్భ జలాలు ఇంకిపోయి రానున్న కాలంలో నీళ్లకు ఇబ్బందిగా మారుతుందని ప్రభుత్వానికి చెల్లించవలసిన ఆదాయానికి గండి పడే విధంగా ఉందనీ ఇట్టి రోడ్డు పనులకు మట్టిని ఉపయోగించిన వాహనాల సంఖ్య కంటే అదనపు వాహనాలను పెట్టి ఇష్టం వచ్చినట్టుగా తోలుతున్నారని వారు ఆరోపించారు.

# డీలర్లు చట్టాలకు లోబడి వ్యాపారం చేయాలి

- మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్ విజయచంద్ర
- మధిర రూరల్ సీఐ మధు

**మధిర ప్రజా జ్యోతి** డీలర్లు అందరూ విత్తన చట్టం పురుగుమందుల చట్టం ఎరువుల చట్టం లకు లోబడి వ్యాపారం చేయాలని డీలర్లకు సూచించారు. మధిర రైతు వేదికలో మధిర మరియు ఎర్రుపాలెం మండలాల ఇన్పుట్ డీలర్లకు సమావేశం నిర్వహించారు. వానాకాలం సమీపిస్తున్న సందర్భంగా డీలర్లు అందరూ విత్తనాలను మంచి కంపెనీల నుంచి తెప్పించి రైతులకు అమ్మాలని దానికి సంబంధించిన ఇన్వాయిసులు ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు మరియు గ్రో అవుట్ రిజల్ట్స్ దగ్గర పెట్టుకోవాలని స్టాక్ రిజిస్టర్ లను ప్రతిరోజు అప్డేట్ చేయాలని డీలర్లకు సూచించారు. రైతుల ప్రయోజనార్థం రైతులకు అమ్మేటువంటి విత్తనాల గుణగణాలను రైతులకు వివరించాలని మరియు రైతులకు సరియైన రీతిలో గైడెన్స్ ఇవ్వాలని కోరారు. ప్రతి నెల 5వ తారీఖున ఫ్యామిలీలో విత్తన స్టాక్ రిపోర్టును అప్డేట్ చేయాలని ఏ డి ఏ డీలర్లకు ఆదేశించారు. ఎరువులకు సంబంధించిన ఓ ఫార్ములను లైసెన్స్ లో పొందుపరచుకోవాలని మరియు పురుగుమందులకు సంబంధించిన ప్రిన్సిపాల్ సర్టిఫికెట్లు లైసెన్స్ లో పొందుపరచుకోవాలని డీలర్లను ఆదేశించారు. ఎక్స్పైర్ స్టాక్ ఉన్నట్లయితే సపరేట్గా ఉంచి ఎక్స్పైర్ స్టాక్ నాట్ ఫర్ సేల్ అని బోర్డు పెట్టాలని డీలర్లకు సూచించారు. లైసెన్సులను కనిపించే విధంగా డిస్ప్లే చేయాలని మరియు స్టాక్ బోర్డులను ప్రతిరోజు అప్డేట్ చేయాలని తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను ఎరువులను పురుగుమందులను మాత్రమే సరఫరా చేయాలని ఎవరైనా నిబంధనలను అతిక్రమించినట్లయితే వారి మీద చర్యలు తీసుకోబడుదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధుర సాయి దీక్షిత్ ఎర్రుపాలెం ఏవో సాయి శివ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ దీపికల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

- గ్రామ దీపికలకు కనీస వేతనం 20000 ఇవ్వాలి



**సత్తుపల్లి మే23(ప్రజా జ్యోతి )** సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో తాహసీల్దార్ కార్యాలయం దగ్గర రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న గ్రామ దీపికలకు సిఐటియు జిల్లా కోశాధికారి చలమాల విటల్ రావు, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొలికపోగు సర్వేశ్వరరావు గ్రామ దీపికల జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు మద్దతు తెలియజేసి వాళ్ళ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు సేవలందిస్తున్న గ్రామ దీపికల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. గ్రామ స్థాయిలో అనేక బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ గ్రామ దీపికలకు తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, సంక్షేమ సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.గ్రామాల్లో ప్రజలకు ప్రభుత్వ పథకాల సమాచారం అందించడం,సర్వేలునిర్వహించడం, వివిధ శాఖల పనుల్లో సహకరించడం వంటి కీలక బాధ్యతలు గ్రామ దీపికలు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. అయితే వారికి కనీస వేతనం కూడా అందకపోవడం బాధాకరమన్నారు.గ్రామ దీపికలకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేసి, పని ఒత్తిడిని తగ్గించే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సత్తుపల్లి రూరల్ కన్వీనర్ కావూరి వెంకటేశ్వరరావు సంతోష్ ట్.సరోజినీ, కే.సుజాత, స్రవంతి, జామున,రాణి,జమలమ్మ,ధనలక్ష్మి,కృష్ణవేణి.చిట్టెమ్మ,ముంతాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పంట అవశేషాలను కాల్చవద్దు

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- పర్యావరణ పరిరక్ష ణతో పాటు భూసారం కాపాడాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పంట అవశేషాలను కాల్చడం వల్ల మంటలు అదుపు తప్పి పక్కనున్న పంటలు,ఆస్తులు, విద్యుత్ లైన్లు దెబ్బ తినే ప్రమాదం ఉందని, పశువులకు కూడా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి, భూసారానికి,రైతుల ఆర్థిక పరిస్థితికి తీవ్ర నష్టం కలుగుతుందని, పంట అవశేషాలను కాల్చవద్దని ఖమ్మం జిల్లాలో పంట కోత అనంతరం పంట అవశేషాలను విస్తృతంగా కాల్చుతున్న ఘటనలు గమనించబడుతున్నాయని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.

పంట అవశేషాలను కాల్చినపుడు హానికర వాయువులు విడుదలై గాలి కాలుష్యం పెరుగుతుందని,దీని వల్ల ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు పెరిగే ప్రమాదం ఉందన్నారు. పంట అవశేషాల దహనం వల్ల నేలలోని సేంద్రియ కర్బనం, నత్రజని, ఫాస్ఫరస్,పొటాష్ వంటి కీలక పోషకాలు నశించి భూసారం తగ్గిపోతుందని,దీని ఫలితంగా రైతులు అధికంగా రసాయన ఎరువులపై ఆధారపడాల్సి రావడంతో ఖర్చులు పెరిగి,దిగుబడి తగ్గుతుందని చెప్పారు.రైతులు పర్యావరణాన్ని కాపాడే విధంగా వ్యవహరించి, పంట అవశేషాలను కాల్చకుం డా రోటవేటర్ ద్వారా నేలలో కలియదున్నడం, కంపోస్ట్ లేదా వర్మీ కంపోస్ట్ తయారు చేయడం,పశుగ్రాసంగా వినియోగించడం,మల్చింగ్ పద్ధతులు అ నుసరించడం వంటి ప్రత్యామ్నాయాలను అవలంబించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో తెలిపారు.

## రంగురంగుల ఆకర్షణీయమైన స్కూల్ బ్యాగులు అందుబాటులో ఛాయిస్ స్పోర్ట్స్

- షాప్ యజమాని జానీ
- నాణ్యతకు, నమ్మకానికి మారుపేరు ' ఛాయిస్ స్పోర్ట్స్'..
- అందరికీ అందుబాటులో సరసమైన ధరలకే




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** వినియోగదారుల నమ్మకాన్ని చూరగొంటూ, నాణ్యమైన ఉత్పత్తులను అందిస్తున్న స్టేషన్ రోడ్డు ఎక్సలెంట్ ఫుట్వేర్ ఎదురుగా ' ఛాయిస్ స్పోర్ట్స్' లో సరికొత్త హంగులతో నూతన విద్యాసంవత్సరాన్ని పురస్కరించుకుని రకరకాల స్కూల్ బ్యాగులు అందుబాటులోకి వచ్చాయి.విద్యార్థుల అభిరుచులకు అనుగుణంగా,విభిన్న రంగులు,డిజైన్లలో లభించే అత్యాధునిక స్కూల్ బ్యాగులను ఇక్కడ ప్రదర్శనకు ఉంచారు.కేవలం స్కూల్ బ్యాగులే కాకుండా, ప్రయాణాలకు సౌకర్యవంతంగా ఉండే విభిన్న బ్రాండ్ల సూట్ కేసులు కూడా ఇక్కడ లభిస్తాయి.మహిళల కోసం ట్రెండీగా ఉండే లేడీస్ హ్యాండ్ బ్యాగ్స్, పర్సులు సరికొత్త డిజైన్లలో అందుబాటులో ఉన్నాయి.అంతేకాకుండా, అన్ని వయసుల వారికి సరిపోయేలా అద్భుతమైన క్వాలిటీ గల షూస్, చెప్పుల్స్ (పాదరక్షలు) కలెక్షన్స్ కూడా సిద్ధంగా ఉన్నాయి.మార్కెట్ ధరలతో పోలిస్తే, ఇక్కడి ఉత్పత్తులన్నీ అందరికీ అందుబాటులో ఉండే రీజనబుల్ ధరలకే లభించడం విశేషం.నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, మన్నికైన వస్తువులను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని ప్రోపరేటర్ జానీ తెలిపారు.మధ్యతరగతి, సాధారణ ప్రజల బడ్జెట్‌కు లోబడే ఈ ధరలను నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు.వినియోగదారులు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ షోరూమ్‌ను సందర్శించి నచ్చిన వస్తువులను కొనుగోలు చేయాలని 'ఛాయ్ స్పోర్ట్స్' యాజమాన్యం కోరుతోంది.

## కీర దోసకాయ వల్ల కలిగే ముఖ్యమైన ఆరోగ్య ప్రయోజనాలు

**శరీరాన్ని హైడ్రేట్ ఉంచడంలో, బరువు తగ్గించడంలో మరియు డయాబెటిస్ నియంత్రణలో కీర దోసకాయ (Kheera/Cucumber) అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో 95 శాతం నీరు, విటమిన్లు (A, K, C) మరియు యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి.**



**బరువు నియంత్రణ:** ఇందులో కేలరీలు చాలా తక్కువగా మరియు ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది కడుపు నిండిన భావనను కలిగించి, బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

**మధుమేహ నియంత్రణ (డయాబెటిస్):** కీర దోసలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువ. ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది: పీచు పదార్థం మరియు నీరు ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది.

**చర్మ సంరక్షణ:** కీర దోస చర్మానికి మంచి తేమను అందిస్తుంది. దీని ముక్కలను కళ్లపై పెట్టుకుంటే కళ్ల కింద నల్లటి వలయాలు, వాపులు తగ్గుతాయి.

**శరీరానికి చలువ:** వేసవిలో శరీరం డీహైడ్రేట్ అవ్వకుండా కాపాడుతుంది. అధిక వేడిని తగ్గించి శక్తిని ఇస్తుంది.

**గుండె ఆరోగ్యం:** ఇందులో ఉండే పొటాషియం మరియు మెగ్నీషియం రక్తపోటును (బీపీ) నియంత్రిస్తాయి.

### వేసవిలో రోజూ దోసకాయ తింటే జరిగేది ఇదే..

వేసవిలో రోజూ దోసకాయ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దోసకాయలోని విటమిన్–ఎ, విటమిన్–సి, విటమిన్–కె, పొటాషియం, ఫైబర్.. రోజూ దోసకాయ తినడం వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది.చర్మం, కళ్ళు, జుట్టు ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుంది.జీవక్రియను పెంచడంలోనూ సాయం చేస్తుంది.

### రోజూ దోసకాయ తినవచ్చా?

ప్రతిరోజూ దోసకాయలు తినడం వల్ల నోటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మరియు మెరుగుపరచుకోవడానికి సహాయపడుతుంది .ఎందుకంటే దోసకాయలలో అధిక మొత్తంలో నీరు మరియు ఫైబర్ ఉంటాయి, ఇవి ఆరోగ్యకరమైన చిగుళ్ళు మరియు దంతాలకు మద్దతునిస్తాయి, తద్వారా దంతాలు ప్రకాశవంతంగా, బలంగా మారతాయి. అంతేకాకుండా, దోసకాయలలోని ఫైటోకెమికల్స్ దుర్వాసనకు కారణమయ్యే బ్యాక్టీరియాను సమర్థవంతంగా తొలగిస్తాయి.

## భరత నాట్యానికే ఊపిరి మాధవరావు

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** భరత నాట్యానికే ఊపిరి నటరాజ నృతానికేతన్ చీఫ్ ఎస్ మాధవరావు అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగరంలో కన్యకాపరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ఉన్న ఏసీ పంక్షన్ హాల్ లో నటరాజ నృతానికేతన్ ఆధ్వర్యంలో యాభై ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. తొలుత నూతి కాంగ్రెస్ నాయకులు చల్లా ప్రతిభా రెడ్డి, బోజేడ్ల సత్యనారాయణ,గోపాల్,సీనియర్ జర్నలిస్టు మాధవరావు యెగినాటి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ నేటి తరంలో భరత నాట్యం, కూచిపూడి,కటక్ లాంటి వాటిని మరిచిపోకుండా భవిష్యత్తు తరాలకు చెందిన చిన్నారులకు కళను వెలికితీసి ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి మాధవరావు అని తెలిపారు. మాస్టర్ మాధవరావు వద్ద శిక్షణ పొందిన వేలాది మంది వివిధ విదేశాల్లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ మన దేశ చరిత్రను తిరగరాసే విధంగా కృషి చేయడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ నాయకురాలు చల్లా ప్రతిభా రెడ్డి మాట్లాడుతూ కళలకు సంబంధించి రానున్న రోజుల్లో కూడా మంచి గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. అనంతరం ప్రతిభ కనబరిచిన చిన్నారులకు మోడల్,మెమోంటో లను బహుకరించారు.తొలుత చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం, కూచిపూడి, కటక్ లాంటి నృత్యాలు ఎంతో ఆకట్టుకున్నాయి.

## మిషన్ భగీరథ నీలు అందించి తాగు నీరు సమస్య పరిష్కరించలి

- సీపీఎం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు




**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నా పట్టించుకున్న వారే లేకుండా పోయాడని, వెంటనే సమస్య పరిష్కరించాలని మండల పరిధిలోని మామునూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామస్తులు సీపీయం పార్టీ అద్యర్యం లో ఆందోళన నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీయం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ తాగు నీరు సరఫరా కావడం లేదని, ఒకవేళ సరఫరా చేసినా కలుషిత నీరే వస్తున్నయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మిషన్ భగీరథ నీరు వచ్చేవని గత ఎనిమిది నెలలుగా మిషన్ భగీరథ నీరు పూర్తిగా ఇవ్వకుండా తాగునీటి సమస్యకి కారకులయ్యారని మర్శించారు. పశువులు సేద తీర్చుకునే మామునూరు పేట చెరువు నీటిని శుద్ధి చేయకుండా డైరెక్ట్ గా గ్రామ ట్యాంకు ఎక్కించి ఆ నీరుని ప్రజలకు అందిస్తున్నారని ఈ నీటిలో జలగాలు, పాచి, బురద మురుగుతో నీరు రంగు మారి దుర్వాసన వస్తున్న ఈ కలుషిత నీరు తాగడం,అవసరాలకు ఉపయోగించటం వల్ల జీవకోస సమస్యలతో పాటు చర్మ వ్యాధులు వస్తున్నాయని వేలాది రూపాయలతో వైద్యం చేయించుకున్న మల్ల మల్ల అనారోగ్య సమస్య పునరావృతం అవుతుందని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం,ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వీడి స్వచ్ఛమైన సురక్షితమైన తాగునీరు అందించాలని లేనిపక్షంలో ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. తాగు నీరు సమస్య వెంటనే పరిష్కరించాలని గ్రామ సర్పంచ్ షేక్ పెద్ద బాబు సాహెబ్ , ఉప సర్పంచ్ మారబత్తుల ఆదిలక్షి ,పంచాయతీ కార్యదర్శి నరేంద్ర రెడ్డి కి గ్రామస్థుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు షేక్ లాల్ సాహెబ్, గ్రామ శాఖ కార్యదర్శి కన్నెబోయిన శ్రీనివాసరావు, షేక్ కరీం, బేతు శ్రీను,వేల్పుల స్వామి, గ్రామస్తులు పాల్గొన్నారు.